# రవాణా రంగాన్ని రక్షించుకుందాం!
# కార్మిక హక్కులు కాపాడుకుందాం!
# చలో పార్లమెంట్ - 24 మార్చ్ 2025 పాల్గొనండి- జయప్రదం చేయండి!

రవాణా రంగ కార్మిక సోదర సోదరీమణులారా,

రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల  పరిష్కారానికై 24 మార్చ్ 2025న చలో పార్లమెంటుకు ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో చలో పార్లమెంటులో పాల్గొనాలని ఏఐఆర్టిడబ్ల్యుఎఫ్ విజ్ఞప్తి చేస్తున్నది.

**చలో పార్లమెంట్ ఎందుకు?** రవాణా రంగం, ఈ రిక్షా మొదలుకొని ఆటో, టాక్సీ, లారీ, ప్రైవేట్ బస్సు, ఆర్టీసీ వగైరాలన్నీ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఈ దుస్థితికి కారణం. కార్మికుల పని పరిస్థితులు దుర్భరంగా మారాయి. ఈ పరిస్థితులు మారాలంటే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. అందుకే  చలో పార్లమెంటుకు ఏఐఆర్టి డబ్ల్యూ ఎఫ్ పిలుపునిచ్చింది.

**కార్మికుల స్థితిగతులు:** పగలనకా రాత్రనకా, ఎండ, వాన, చలి కాలాలలో కూడా 24 గంటలు రోడ్లపై వాహనాలు నడిపేది డ్రైవర్లు. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితుల్లో వీరు విధులు నిర్వర్తించాల్సి వస్తున్నది.వీరికి కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, సామాజిక సంక్షేమ చట్టం గాని లేవు. సంఘవిద్రోహశక్తుల దాడులు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగాయి. నిత్య జీవితాసర సరకుల ధరలు ఆకాశాన్నంటాయి. విద్యా, వైద్య ఖర్చులు భరించలేనంతగా కొండెక్కాయి. గొర్రెకు బెత్తెడే తోక అన్న చందంగా ఆదాయం మాత్రం పెరగలేదు.

**సామాజిక సంక్షేమ చట్టం:** భవన నిర్మాణ కార్మికులు పోరాడి వెల్ఫేర్ బోర్డును సాధించుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకే వెన్నెముకగా ఉన్న రవాణా రంగ కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం ఇంతవరకు లేదు.

**పెనాల్టీలు:** పుండు మీద కారం చల్లిన చందంగా  మోటారు వాహనాల చట్ట సవరణలో భారీగా పెంచిన పెనాల్టీల భారంతో నడ్డి విరుగుతున్నది. పోలీసుల వేధింపులు నిత్యకృత్యం అయినాయి.  ఫలితంగా పొద్దున్నుంచి రాత్రి దాకా కష్టపడి పనిచేసినా కుటుంబ పోషణ భారంగా మారింది.

**ప్రమాదకర లేబర్ కోడ్ లు:** కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా కార్మికులకు కొద్దిపాటి వెసులను కల్పించే కార్మిక చట్టాలను కూడా రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది. సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, బేర సారాల హక్కు, సమ్మెహక్కును హరించ తలపెట్టింది. ఆ కోడ్ ల అమలుకు ప్రభుత్వం తీవ్ర సన్నాహాలు చేస్తున్నది.

**కుదేలైన రవాణా రంగం:** అంతర్జాతీయ మార్కెట్ లో ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గినా మనదేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి మబ్బడిగా  పెంచింది. ఇన్సూరెన్స్ ప్రీమియం, టోల్ చార్జీలు, విడిభాగాలు తదితర ఖర్చులన్నీ తడిసి మోపెడైనాయి. ఆదాయాలు తదనంగా పెరగలేదు. ఫలితంగా వాహనాల నిర్వహణ కుటుంబ పోషణ దుర్భరంగా తయారైయినాయి.

**అసలుకే మోసం:** కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయిందన్న చందంగా కేంద్ర ప్రభుత్వం 2019లో మోటారు వాహనాల చట్టానికి చేసిన సవరణలు ఉనికికే ప్రమాదాన్ని తెచ్చిపెట్టాయి. అప్పో సప్పో చేసి ఆటో, టాక్సీ, లారీ లాంటి వాహనాలు కొనుక్కొని బతుకుతున్న వారిని గెంటివేసి ఉబర్, ఓలా, రాపిడో, పోర్టర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టంలో అగ్రిగేటర్ అనే కొత్త సెక్షన్ 93 ను చేర్చింది.  మొత్తంగా రవాణా రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది.

**విఫలమైన ప్రయత్నాలు:** రవాణా రంగాన్ని కాపాడడానికి, కార్మికుల సంక్షేమం, భారీగా పెరిగిన పెనాల్టీల తగ్గింపు, ఆత్మగౌరవంతో విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసింది. ఫెడరేషన్ అనేక నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. డిసెంబర్ 18వ తేదీన రవాణా శాఖ మాత్యులకు వినతిపత్రం అందజేసి సమస్యలపై చర్చించింది. అయినా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది.

**పరిష్కారం:** ఈ దుస్థితి ఇంకా కొనసాగాలా? బ్రతికినంత కాలం వెట్టి చాకిరీ చేస్తూ బానిస బతుకులు బతకాలా? ఇక సహించేది లేదని వెలుగెత్తాలి! ప్రభుత్వ వినాశకర విధానాలను తిప్పి కొట్టాలి. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి.అందుకే చలో పార్లమెంటుకి ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ పిలుపునిచ్చింది. రవాణా రంగ కార్మికులందరూ చలో పార్లమెంటు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని AIRTWF పిలుపునిస్తున్నది. కింది డిమాండ్లు పరిష్కరించాలని ఫెడరేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**డిమాండ్లు:**

1. డీజిల్ ధరలు, బీమా ప్రీమియం మరియు టోల్ ఛార్జీలను తగ్గించాలి.

2. వెహికల్ స్క్రాపింగ్ పాలసీ తప్పనిసరి కాకూడదు. వాహన తనిఖీ రవాణా శాఖ ఆధ్వర్యంలో జరగాలి. ఇందులో ASRTU & CIRT లను భాగస్వాములు చేయాలి. అయినా వాహనాలను స్క్రాప్ చేయాలని నిర్ణయిస్తే, మొత్తం ధరలో 1/3 వంతు భారత ప్రభుత్వం మరియు 1/3 వాహన తయారీ కంపెనీ సబ్సిడీ గా ఇవ్వాలి.

3. రవాణా రంగం మరియు చిన్న యజమానులను రక్షించడానికి మోటారు వాహనాల సవరణ చట్టం 2019ని తగిన విధంగా సవరించాలి.

4. ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల బారి నుండి ఉపశమనం పొందేందుకు జాతీయం చేయబడిన ఆర్థిక సంస్థల ద్వారా చిన్న యజమానులకు రుణాలు ఏర్పాటు చేయాలి.

5. స్వయం ఉపాధితో సహా అసంఘటిత రోడ్డు రవాణా కార్మికుల కోసం సామాజిక భద్రతా చట్టం చేయాలి.

6. కనీస సంఖ్యతో నిమిత్తం లేకుండా లేకుండా అసంఘటిత రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తించేలా PF, ESI చట్టాలు సవరించాలి.

7. మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఆక్ట్ (MTW చట్టం) యొక్క నిబంధనలు, పని గంటలు, వారపు విశ్రాంతి రోజు మొదలైన వాటిని ఖచ్చితంగా అమలు చేయాలి.

8. నేషనల్ పర్మిట్ గూడ్స్ వాహనాలపై డబుల్ డ్రైవర్ల నిబంధనను పునరుద్ధరించాలి.

9. అన్ని జాతీయ రహదారులపై డ్రైవర్లకు వసతులతో కూడిన సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

10. BNS-2023 లోని సెక్షన్ 106(1) & (2)ని ఉపసంహరించుకోవాలి. తదనుగుణంగా చట్టంలో సవరణలు చేయాలి.

11. Uber/Ola/Rapido/Porter మొదలైన వాటికి ప్రత్యామ్నాయంగా భారత ప్రభుత్వం ఒక యాప్ ను అభివృద్ధి చేసి కంపెనీల దోపిడీ నుండి డ్రైవర్లు మరియు వినియోగదారులను రక్షించాలి.

12. ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని జాతీయ రహదారులపై వాహనాల వేగానికి అనుగుణంగా విభజనను అమలు చేయాలి. లోప భూయిష్టంగా ప్రమాదకరంగా రోడ్ల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.

13. STUలను బలోపేతం చేయాలి మరియు విస్తరించాలి.

14. RTC చట్టం 1950 ప్రకారం STUలకు క్యాపిటల్ కంట్రిబ్యూషన్ పునరుద్ధరించాలి.

15. అన్ని STUల యొక్క బాకీ ఉన్న అప్పులు ప్రభుత్వ ఈక్విటీ గా మార్చాలి.

16. ఎలక్ట్రిక్ బస్సుల సేకరణ, నిర్వహణ మరియు ఆపరేషన్ లను STUలకు అప్పగించాలి. సబ్సిడీ మరియు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ STU ల కు చెల్లించాలి.

17. నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి.